వనితాలోకం:

# నెక్లెస్

'ఆ రవలగుద్దులతూ ఆ బేసరుతూ సాయం మెళ్లో ఓ 'నెక్లెస్' ఉంటే ఎంత బాగుండునూ!' అని మావారు అనుదినమూ కాకపోయినా - అనేకపర్యాయాలు అంటూ బాధ వెలిబుచ్చటం పరిపాటి.

దానికి నేను 'పోనీ లెద్దురూ! అవీ లేనివా ళ్లెంతమంది లేరూ? 'ఉంటే ఎంత బాగుండునూ!' అనుకోవటానికి అంతేముంది? మనకీ ఆస్తోమతు కలిగినప్పుడు చేయించుకో వచ్చు చేయించలేకపోతున్నానే అని మీ రలా బాధపడకండి!' ఇంచుమించు ఈ ధోరణిలో సమాధానం ఇవ్వటం దానితో ఆ ప్రసంగం మారటం మామూలు.

ఇది సామాన్యంగా జరిగేది - అయినా వారు దాన్ని అంతతో మరిచిపోక, 'నువ్వు నన్ను మరిపించాలని అలాగంటున్నావు కాని, నిజానికి ఏ స్త్రీకి ఉండదూ పుస్తెల తాడూ నల్లపూసల గొలుసూ కాక కనీసం ఒక 'నెక్లెస్' అయినా ఉండాలని?' అని వారు పొడిగిస్తే -

'మీరూ మంచి 'సూట్సు' వేసుకొంటే చూసి ఆనందించాలనే ఆశ నాకుమాత్రం ఉండదూ? ఉంటుంది అంతమాత్రం చేత - అందుకని మీరూ - ఇందుకని నేనూ దిగాలుపడి ఈ సంతోషాన్ని పాడుచేసికోవటం ఏమంత ఉత్తమమైందో చెప్పండి?' ఈ ధోరణిలో నా ప్రత్యుత్తరము ఇస్తే, వారు పొందే ఆశ్వాసమూ-తృప్తీ - ఎంతటి పరిమాణంలో ఉంటేవో నేను గుర్తించటం వల్ల ఒక విధమయిన గర్వముతంటి తృప్తి భావనా భరంతో నా హృదయం స్పందించే సమయాలూ తక్కువగా లేవు ... ఒకసారి జరిగిన సంగతి —

మా వారికో స్నేహితుడు - దాసుగారని - ఉన్నారు ఆయన దగ్గర 'కెమేరా' ఉందట — 'ఫోటోగ్రాఫర్' దగ్గరకు వెళితే బోలెడు అవుతుంది. కనుక ఇతనిచేత 'ఫోటో' తీయించుకొని దాన్ని 'ఎన్లార్జ్' చేయిస్తే, తేలికలో తెమిలిపోతుంది బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో ఆయన్ని రమ్మన్నారు సరదాగా మావారు —

'ఫోటో' సహజస్థితిని వ్యక్తం చేయాలే గాని దానికోసం తయారయి 'పోజు' పెట్టి కూర్చోవటం అంటే గిట్టదనే కోటీలో వారు మావారు. వారితో కలసి 'ఫోటో' తీయించు

## "అనంతరం"

కోనేప్పుడు నేనూ ఆ పద్ధతికి అంగీకరించవలసి వచ్చింది. గోడ్డీలోని విరబూసిన నందివర్ధనం మొక్కకు కొంచెం అటూ ఇటూగా ఇద్దరం నిల్చొన్నాం. సరిగ్గా 'రెడీ' అనబోతున్నారు

ఇంతలో ప్రక్కవాటాలో ఉన్న మామ్మగారు

'మీరు నాకు ముందు చెప్పకపోయినా, నాకూ ముద్దూ ముచ్చటా తెలుసు ఇందమ్మా లక్ష్మీ! ఇది మెళ్ళో వేసుకో!' అంటూ తమ మనుమరాలి క్రొత్త 'నెక్లెస్' తెచ్చి నా మెడలో వేశారు నేను వద్దంటున్నా మానక

ఆయన 'క్లిక్' మనిపించిన తరువాత ఆ 'నెక్లెస్' లేకుండా కూడా ఓ 'స్నాప్' తీయించారు మావారు —

ఇంతవరకూ సహజంగానే జరిగిపోయింది వారిద్దరూ అక్కడుండగానే 'నెక్లెస్' మామ్మగారిచేతికి ఇయ్యబోతూను ఆమె 'ఉంచుకోవమ్మా ఇవ్వాళటికి, అచ్చు లక్ష్మీదేవిలాగ ఉన్నావు అది పెట్టుకొంటే' అని నన్ను బలవంతం చేశారు చివరకు నేను ఇచ్చివేశాను - అంతతో పోనీక మామ్మగారు —

'ఏం బాబూ! ఓ నాలుగు కాసులు పెట్టి

ఓటి చేయించలేరూ అమ్మాయికి, ఎంతో సేపూ మీ ఖర్చులూ మీరూ ఏమిటో అంతేగాని అందం చందం ఆలోచించక పోతే ఎలాగ చెప్పండి' అని అనేశారు —

ముగ్గురమూ పకపకా నవ్వులు నవ్వేశాము మావారి నవ్వును బట్టి ఆందోళన కలిగింది నాకు

ఆరాత్రి వారు 'చిన్నబుచ్చుకొని' ఎంతో 'ఇదై' అయ్యారు ఆయన్ని సముదాయించుకోవటంలో నాకు మామ్మగారిమీద అంతా ఇంతా కోపం గాదు వచ్చింది;

కాని, మామ్మగారు చేసిన మహాపరాధం మాత్రం ఏముంది? వారికి నాకూ ఉన్న చనువు అలాంటిది వారికీ మాకూ ఉన్న ప్రేమాభిమానాలముందు అలాంటివి గణించరాలేం కావు.

ఆమె ఆ అనటంలో నిజానికి నామీద ప్రేమతో ఓ కొరత తమకుండకూడదనే ఆతురతతో మమ్మల్ని కించపరుద్దామని కానే కాదు.

ఇది మా వారికీ తెలుసు. అయినా బాధ పడతారు. ఏం చేయను నాలా ఓదార్చలేని వారా? ఎన్నో విషయాలు అత్యల్పంగా ఉండేవాళ్లు కొన్ని విషయాలలో ఇంత ఇదవుతారు.

ఇలాంటి చిన్న చిన్న సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి వేసంగి సెలవులు వచ్చాయి

చేస్తారు. ఇలా చేసి చేసి, చివరకు — 'ఆయనేం వ్రాయగలడు? ఆమె ఏం వ్రాయగలదు? ఎవరో వ్రాసి ఈ పేరు పెట్టి ఉంటారు!' అని తేల్చేస్తారు

రచయితలలో కొందరు పైకి ఏమాత్రము పొంగనివారున్నారు భావయుక్తముగా ప్రసంగము చేయలేనివారు కూడా ఉన్నారు ఆ కారణము చేత వాళ్లు వ్రాయలేరని నిర్ణయించటానికి వీలు లేదు కదా అన్ని విషయాలు కొట్టినపిండివలె మాట్లాడే వారిని చూస్తే ఎంతైనా వ్రాసి ఉంటారని పిస్తుంది కాని వారిలో కొందరు కొంగితను మీరు కలము పట్టరు

రచయితలలో రచనలలో గల నిజానిజాలను కనుక్కోవటము తేలికయిన పని కాదు ఈ పరిశోధనలలో స్థూలదృష్టి ఫలించదు సూక్ష్మదృష్టికూడా ఒక్కొక్క సందర్భములో ఫలించదు నిజానిజాలు పాపపుణ్యాలు పరమాత్మకే వేద్యము. ★


# బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టరు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులను చూచి మోసపోవద్దు ఈ తాత్కాలికము మాయవానసగల "మన మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును తలనొప్పి నగ్గరా జబ్బుల నివారించును "జ్ఞానశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0 3 సీసాలు రు 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు 5-0-0. 3 సీసాలు రు 12/ పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు 7/-లు 3 సీసాలు రు 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు 500/-

GENERAL LABORATARIES,
(H O) P O Rajdhanwar (H Bagh)

# ★ నెక్లెస్ ★

మానాన్నగారిఊరు వెడుతున్నాం - తాడేపల్లిగూడెంలో దిగి మార్టేరు పోయే బస్సు ఎక్కినాము. కొందరు ఆడవాళ్లు అదివరకే కూర్చుని ఉన్న సీటులో గల ఖాళీని నేను ఆక్రమించా. నా ప్రక్కన ఉన్నామెకు ఒక పాతికేళ్లు ఉండవచ్చు. మెడలో సాలీడు నెక్లెస్. చేతికో రవల వంకీ. జార్జెట్ - కాదుకాని 'ఇమిటేషన్' - సిల్కుచీరా - ఇదీ ఆమె వేషం. ఆమె ప్రక్కన ఉన్నవాళ్లు ఇద్దరూ ముసలమ్మలు - అందుచేత నన్ను బస్సులోకి ఎక్కగానే తన ప్రక్కన కూర్చోమని ఆహ్వానించింది

ఇక్కడ నన్ను గురించి - అంటే నా వేషాన్ని గురించి - కొద్దిగా చెపుతాను - నా నగల విషయం సరేసరి - కలనేత చీర కట్టుకున్నా - దాని రంగు ముదరబోయే లేత మట్టిచిగురు రంగు. ఆ ప్రయాణంలో దాన్నే కట్టుకోవటానికి తగు కారణాలున్నాయి

మొదటిది:- అది మావారు కొన్న మొట్టమొదటి చీర.

రెండవది:- ఇది వారు కొంటారని నే ననుకోలేదు - వారు కొనేవరకూ వారూ కొంటా ననుకోలేదు - ఎవరికో తోడుగా బట్టల కొట్టులోకి వెళ్ళారుట - ఎవరో ఇలాంటి చీర కొనటం చూశారుట - తమకూ నచ్చిందట-ఇరవైరూపాయల బేడా ఇచ్చి తీసుకు చక్కావచ్చారు - ఇలా అనపేక్షితమై అతర్కితమై వచ్చింది -

మూడవది - దానిని నేను కట్టుకొంటే వారికి చాలా సంతోషం.

నాలుగవది.- పుట్టింటికి వెడుతూ ఉండటం—

మెడలో నగలులేని లోటు కనిపించక ఉండటం కోసం జరిఅంచును మెడకు చుట్టూ నలగకుండా పైట త్రిప్పాను -నా వేషాన్ని నేను ఇలా వర్ణించుకోవటం అంత బాగా లేదు కాని అవసరం

ఆమె పలకరించింది.

'ఏ ఊరునుంచి వస్తున్నారు?'

'ఏలూరునుంచి'

'ఎందాక వెడుతున్నారు?'—

'అత్తిలి'

ఈ రకంగా ప్రారంభమైంది సంభాషణ. అంతమందిలో మాటాడటం చాలా ఎబ్బెట్టుగా ఉంది నాకు. కాని ఆమెతో తప్పలేదు-అక్కడికీ ఎక్కడికక్కడికి త్రుంచివేయటానికి ప్రయత్నిస్తూనే ఉన్నా. సాధ్యమైనంతవరకూ ఇతరులకి వినిపించకుండానే మాటాడుతున్నా — మధ్యలో అంది తకీమని—

'మరి మీ వారు ఉద్యోగం చేస్తున్నారన్నారు, ఓ 'నెక్లెస్సు' న్నా చేయించుకున్నారు కారేం ఇంకా?' అని.

నా గుండె ఆగిపోయినంత పని అయింది మా వారి వైపు చూశాను ఆయన అప్పుడే మరోవైపు చూడటం ఆరంభించారు? తెలిసిపోతూనే ఉంది. వారెటు చూస్తూ ఉన్నా వారికీ మాట వినిపించే ఉంటుంది బహుశః. ఎలాగ ఈయన్ని సముదాయించుకోవటం? ఇలాగ నేసిందేవిటి? కాస్తోకూస్తో చదువుకొన్నది లాగుంది. మరీ పల్లెటూరి మనిషి కాదయ్యె. నాకూ తనకూ ఉన్న పరిచయమెంత? నా నగలగొడవ తన కెందుకు? ఆమె మళ్లీ 'ఏమండీ?' అంది.

నేను ఇంక భరించలేక - అతి నిర్లక్ష్యంగా - ఒక్క చిఱునవ్వు మాత్రం ఒలికించాను గాంభీర్యం అభినయిస్తూ.

దానికి ఆమె మానసపత్రంపై ఏమి వ్యాఖ్యానం వ్రాసుకోబోయిందో కాని, ప్రక్కనున్న ముసలావిడ అందుకొంది.

'అదేమిటమ్మా అలాగంటావు - ఇప్పటి వాళ్లు నగలు కూడా పెడుతున్నారా? నువ్వింకా వంకీలూ, - దాని పేరేవిటో - ఆ గొలుసూ తగిలించావుకాని; నీ యీడు వాళ్ళకందరికీ నగలు మోటే; మా మనుమరాలుందా! ఎంతసేపూ జడలేమిటో, ముడులేమిటో, పూలేమిటో, అంతే; ఇప్పుడు పూలుకూడా మోటయ్యాయి; ఒక్క నగన్నా పెట్టుకోదుగదా! అంది;

నాకు ఆ ముసలావిడ నన్ను అదోవిధంగా తీసి పారేస్తోందేమో; అని కోపం వచ్చింది; అంతకంటే ఆవిడ - ఇక్కడికే ఈవిడతో గొడవకే పతిమతిమవుతూఉంటే ఆమెఅంగుకోవటం ఏమీ నచ్చలేదు - కాని, ఆమె మాటల్లో అంతర్గర్భితమైఉన్న మనమరాలు నగలు పెట్టుకోకపోవటంగురించిన మెచ్చుదలను గమనించటంవల్లా ఆవిడ నాకు సహాయపడినందువల్లా, నాకు సంతోషమే కలిగింది.

అయినా మళ్లీ చిఱునవ్వుకంటే కొంత పైస్థాయి నవ్వుమాత్రమే నవ్వేసి ఊరుకొన్నాను


ఇంతలో అత్తిలి వచ్చేసింది - మేం దిగుతూండగా నా బస్సు స్నేహితురాలి దగ్గరా, ఆ ముసిలావిడ దగ్గరా సెలవు తీసికొన్నాను.

నన్ను ఆహ్వానించేటప్పుడు ఆమె ముఖంలోఉన్న ఉత్సాహం నేను 'ఉంటానండి' అన్నప్పుడు కనుపించలేదు—

దారిలో జట్కాబండిలో కూర్చుని 'ఇలాంటివాళ్లు నాకు తటస్థపడకుండా ఉంటే ఎంత బాగుంటుంది? పోనీ తటస్థపడినా, ఇట్ట ప్రస్తావన తేకుండాఉంటే ఎంత హాయి? పోనీ, తటస్థపడినా, ఇట్టి ప్రస్తావన వచ్చినా, మావారు బాధపడకుండా ఉంటేనో! అసలు బాధేలేదు - ఇవి ఏవి జరిగేవికావు. ఆ భగవంతుడు ఆ 'నెక్లెస్' మావారు చేయించే వీలు కలిగిస్తే పీడ వదలిపోతుంది! అని ఏమేమో అనుకుంటున్నాను - ఇంతలో మావారు 'ఏమిటి! ఆలోచనలో పడ్డావు? ఇల్లొచ్చింది దిగు' అన్నదానికి 'అబ్బే' అని సమాధానం చెపుతూ, ఊహాప్రపంచంలోంచీ బండిలోంచీ దిగాను— ★




ఉచిత బహుమానం!



నం. 501 తలనూనె వుపయోగించువారి జుట్టు విరివిగా పొడుగుగా అందముగా తుమ్మెదవలె యుండును

ఒకసీసా రు 2-8-0 3 సీసాలు రు 6 8-0 ఒకొక్కక్క బాటిలు కొనువారికి 15 సం॥ గ్యారంటితో పనిచేయు రిష్టు వాచి, ఒక కొత్త బంగారు వుంగరం బహుమానం యివ్వబడును. 8 సీసాలు ఒక్కసారి కొన్నవారికి 4 రిషు వాచీలు, 4 వుంగరములు బహుమానం

ఏది నచ్చకున్నా ధర వాపస్

Saniyasi Ayurvedic Pharmacy, (A. P M.) Lal Kuan, Delhi.